క్లుప్తంగా

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో సోమవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు సంక హేమ సుందర్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో రూ.900 కోట్ల వ్యయంతో సమ్మక్క–సారలమ్మ పేరుతో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు హామీ ఇచ్చినందున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జల్లిగంపల లక్ష్మీపతి, అప్పాల రవి, విజయ్, శ్రీకిషన్ సురేష్, చక్రపాణి తదితరులు ఉన్నారు.

'స్వచ్ఛతా హీ సేవా'



స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న పోలీసులు

వాజేడు : మండల పరిధిలోని పేరూరు పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ఆధ్వర్యంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది స్టేషన్ పరిసరాలతో పాటి పోలీసుల నివాసప్రదేశంలో శుభ్రం చేసి, మొక్కలు నాటారు. పరిసరాల శుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు.

పరదాలు, సామగ్రి పంపిణీ

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని కొడిశాల, ఒడ్డుగూడెం గ్రామాల్లో సోమవారం బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీలకు టార్పాలిన్ పరదాలు, దోమ తెరలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు.ఆయా గ్రామాల్లోని పలు కుటుంబాలకు రూ.3వేల విలువ చేసే సామగ్రిని పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆదివాసీలకు బాల వికాస సంస్థ వారు టార్పలిన్ పరదాలు, సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరెం లచ్చు పటేల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకొల తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ లచ్చుమయ్య, నాయకులు పాయం నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

వెంకటాపురం(కె) : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా వలుస రమేష్, కార్యదర్శిగా దాసరి నారాయణరావును ఎన్నుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజేయూ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ హాజరయ్యారు. మహేష్, భార్గవ్, చిట్యాల చక్రి, మోహన్, ప్రసాద్, నారాయణ మూర్తి తదితరులు ఉన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్



ములుగు: మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం యూనియన్ నాయకులు, సభ్యులు ములుగులోని ప్రధాన రహదారిపై ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహంతో పాటు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలన్నారు. అంతేకాకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో దాడులకు వ్యతిరేక కమిటీ చైర్మన్ జాలిగం శ్రీనివాస్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైకాని నటరాజ్, కేతిరి భిక్షపతి, యూనియన్ నాయకులు భూక్య సునీల్ , పడమటింటి నగేష్, మాట్ల సంపత్, సుంకరి సంపత్, చుంచు రమేష్, అలుగొండ రమేష్, రాజువర్ధన్, శరత్‌కుమార్, సృజన్, వెంకన్న, బద్రి, సతీష్, పొన్నాల స్వామి, జలీల్, నందు, సంజీవ్, సుమన్, రాజు, ఎలగందుల శంకర్, మనోజ్, సుమన్, రాజు, సంపత్, రవి, రాజా పాల్గొన్నారు.



వాజేడు: నివాళులర్పిస్తున్న పోలీసులు



ఏటూరునాగారం: కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు



ములుగు రూరల్: నివాళులర్పిస్తున్న సర్పంచ్ అహ్మద్‌పాషా

గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

- ఐటీడీఏ పీఓ అంకిత్



ఏటూరునాగారం: నివాళులర్పిస్తున్న ఐటీడీఏ పీఓ అంకిత్, ఉద్యోగులు

ఏటూరునాగారం: మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాపూజీ చిత్ర పటానికి పీఓ ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధుల పోరాట ఫలితంగానే మనం స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతున్నామన్నారు. విద్యార్థులు, యువత గాంధీజీ మార్గంలో వెళ్లాలన్నారు. మహాత్మా గాంధీ తన జీవితాన్ని జాతికి అంకితం చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, ఏసీఎంఓ రవీందర్, పెసా కో ఆర్డినేటర్ ప్రభాకర్, సిబ్బంది ఆదినారాయణ, వెంకట్, కిరణ్ పాల్గొన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రీకి..

భారత స్వాతంత్య్ర సమరయోధుడు భారత మాజీ ప్రధాని, జై జవాన్, జై కిసాన్ నినాదంతో దేశాన్ని సైనిక, వ్యవసాయపరంగా పటిష్టపరిచిన దార్శనికుడు లాల్ బహదూర్‌శాస్త్రికి, గాంధీజీకి స్థానిక నాయకులు రమేష్, శ్రీనివాస్ లు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రవీణ్, ఖలీల్, వెంకట్, సర్దార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గాంధీజయంతి వేడుకల్లో భాగంగా గాంధీజీ చిత్ర పటానికి జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి ప్రజలకు, జీపీ సిబ్బందికి పంపిణీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల ముగింపు గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్ల అరుణ, వార్డు సభ్యులు కనకతార, రంజిత్, స్వప్న, మానస, మల్లమ్మ, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, రాజేశ్వరి, పద్మ, శ్రీలతతోపాటు ఐకేపీ సిబ్బంది, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



మేడారం మ్యూజియంలో..

ములుగు రూరల్ : మహాత్ముడు చూపిన మార్గం అనుసరణీయమని కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్ పాషా అన్నారు. ఈ మేరకు సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇనుముల సుధాకర్, గుండాల రఘు, రాజయ్య, శివాజీ, రాజు, సర్వర్, అక్బర్, రవి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): వేడుకల్లో పోలీసులు

వాజేడులో..

వాజేడు : గాంధీ జయంతి వేడుకలను పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గాంధీ జయంతి వేడుకలు

వెంకటాపురం(కె) : మండలంలోని పోలీస్ స్టేషన్‌లో స్థానిక సీఐ బండారి కుమార్ గాంధీ చిత్రపటానికి, వేప చెట్టు సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, కోట మల్లికార్జునరావు , సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.



మంగపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(కె)లో..

మంగపేట : మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

వందరోజుల్లో 'ఆరు గ్యారంటీ'ల అమలు



ప్రచారం చేస్తున్న నాయకులు

ములుగు రూరల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యాంటీలను అమలు చేస్తోందని కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బండారుపల్లి, ఇంచర్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతుందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, పేదలకు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, ఉన్నత చదువులకు విద్యార్థులకు రూ.5లక్షల ఉచిత సదుపాయం, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు రూ. 2,500 చెల్లిస్తామన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అశోక్, రాజన్న, ఎల్లావుల అశోక్, చుంచు రవి, రాజేందర్, రామకృష్ణ, బైకాని మధు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి 'ఆశ'ల వినతి



కన్నాయిగూడెంలో సమ్మె చేస్తున్న ఆశ కార్యకర్తలు



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: గాంధీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న దావూద్

వెంకటాపురం(కె) : గాంధీ జయంతి సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులు గాంధీ విగ్రహానికి వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు కట్ల నర్సింహాచారి, తోట మల్లికార్జున రావు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కట్ల రాజు, సంఖ్య ఆదినారాయణ, మీనాకుమారి, అరుణ కుమారి, సడాలు, దేవేంద్ర, పూర్ణ ఉన్నారు.

ఏటూరునాగారం/ వాజేడు : ఆశ వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్‌శాస్త్రీ చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం వారి సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బొగ్గం సరిత, వనజ, రాణి, సరిత, భవాని, భాగ్యలక్ష్మి, సుమలత, స్వరూప, అరుణ, శారద, కాళిక, అరుణ, శాంత కుమారి, దేవి, శివ కుమారి, సరిత, సత్యవతి, దేవమ్మ తదితరులు ఉన్నారు.

మంగపేటలో..

మంగపేట : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు మహాత్మాగాంధీ చిత్రపటానికి సోమవారం వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేని పక్షంలో తమ పోరాటం ప్రజా సంఘాల సహకారంతో మరితం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుజాత, నాగమణి, రమాదేవి, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలోని ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వారం రోజుల నుంచి మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. సోమవారం గాంధీజయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అర్క పాపా, రజిత, లక్ష్మి, స్వప్న, సబిత, రాజేశ్వరి, కోయల, కౌశల్య, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మంగపేటలో..



వాజేడులో..

కోడి పందేల స్థావరంపై దాడి

- 38 మందిపై కేసు నమోదు

వాజేడు : మండల పరిధిలోని లక్ష్మీపురం, గెర్రగూడెం గ్రామాల మధ్య ఊర చెరువు ప్రాంతంలో కోడి పందేల స్థావరంపై వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు దాడి చేశారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా పోలీసులను చూసిన పందెంరాయుళ్లు పరిగెత్తారు. వారిని వెంబడించి పట్టుకుని వాజేడు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. 38 మంది పందెం రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పందెం రాయుళ్ల నుంచి 6 కోళ్లు, 8 కత్తులు, రూ.25,200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బడే నాగజ్యోతి

ములుగు రూరల్ : వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఈ మేరకు మండలంలోని జగ్గన్నపేటకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం అజ్మీరా ధరమ్‌సింగ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి బడే నాగజ్యోతి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జగ్గన్నపేట మాజీ సర్పంచ్ మద్ది రజిత సంపత్, పొట్లాపూర్ సర్పంచ్ కుమ్మిత లలిత అంకిరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, సాగర్, ఆదిరెడ్డి, రమేశ్, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకే సంక్షేమ పథకాలు



ఎస్ఎస్ తాడ్వాయి: జీపీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



వెంకటాపురం(ఎం) : తాళ్లపాడులో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

ఎస్ఎస్ తాడ్వాయి : బీఆర్ఎస్ నాయకులకే దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు మంజూరు చేశారని ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల్ల వెంకన్న అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ మేడారంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు అర్హులకు మంజూరు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే మంజూరు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టేందుకు పథకాల పేరుతో ప్రభుత్వం మోసం చేస్తోందని, ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. అధికారులు స్పందించి అర్హులైన వారికి గృహలక్ష్మి, దళితబంధు పథకాలకు ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మేడారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడియ అనిల్, మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు, ఉప సర్పంచ్ సుధారాణి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, నాయకులు సిద్ధబోయిన రమేష్, ఆలకుంట రమేష్, వట్టం సమ్మయ్య, సిద్దబోయిన వెంకటేష్, నరేష్, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు పథకాలకు గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వావిలాల రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు సీతక్క వెంటే ఉన్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి గృహలక్ష్మి, దళితబంధులో అనర్హులైన లబ్ధిదారుల జాబితాను రద్దు చేసి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు లంజపెల్లి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లూరి నాగార్జున్, నాయకులు పుర్రి సమ్మయ్య, గోసంగి దుర్గారావు, ఈదునూరి మధు, రాంబాబు, రవీందర్, బండారి పెద్దలక్ష్మయ్య, భూపతి జనార్దన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు సంక్షేమ పథకాలు

వెంకటాపురం(ఎం) : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అనర్హులకు కేటాయిస్తూ అధికార పార్టీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తూ ప్రజాసంఘాల నేతలు, మహిళలు మండల కేంద్రంలోని తాళ్లపాడులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నేతలు కాడపాక శ్యాం, అలువాల ఐలయ్య, అల్లకొండ కుమార్, గద్దం రమేశ్, మోలంగూరి మహేందర్, బండి శ్రీనివాస్, వార్డు సభ్యురాలు బోడ తులసమ్మ మాట్లాడుతూ.. దళితబంధు, గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నేతలు పేదలకు కాకుండా అనర్హులకు కేటాయించారని విమర్శించారు. అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నేతలే అధికారులుగా మారి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాలు ఉన్నవారికే ఇస్తూ పేదలను పట్టించుకోవడం లేదన్నారు. గడ్డమీది అశోక్, దొమ్మటి రమేశ్, జంపయ్య, సాంబయ్యతో పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న రాంబాబు

నిరుపేదలు కనిపించలేదా?

మంగపేట : మండలంలో నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అందని ద్రాక్షలా మారిందని బీజేపీ మండల నాయకుడు పల్నాటి సతీష్ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. గృహలక్ష్మి పథకంకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించిన అధికారులకు అర్హులైన నిరుపేదలు కనిపించలేదా? అని ఆయన ప్రశ్నించారు.

ఆరోగ్య పథకాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న శివకుమార్

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ పథకాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉప సర్పంచ్ యార్ల మురళీ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆరోగ్య మిత్ర గొంది శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతి కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్య శ్రీ అప్‌డేట్ కోసం కేవైసీ చేసుకొని డిజిటల్ కార్డులను పొందాలన్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి, కార్పొరేటర్ ఆస్పత్రి వరకు ఆయుష్మాన్ భారత్ ద్వారా చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. ఆర్గానిక్ ట్రాన్స్‌ప్లాంటేషన్, కేన్సర్, డయాలసిస్, న్యూరో సర్జరీ, కార్డియాలజీ మొదలుగా చికిత్సలపై అవగాహన కల్పించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సదస్సులో పంచాయతీ కార్యదర్శి పిట్టల రవి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, కారోబార్ వేణుగోపాల్, గ్రామస్తులు తదితరలుఉ పాల్గొన్నారు.

అంధకారంలో అటవీ గ్రామాలు

మంగపేట : మండలంలోని 28గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో వీధిలైట్ల ఏర్పాటుపై సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో అటవీ గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగక పోవడంతో 2011 నుంచి సర్పంచ్‌లు లేక వారి స్థానంలో ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. నాటి నుంచి నేటి వరకు మండలంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో పరిపాలన కొనసాగుతోంది. అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులు ఉన్నప్పటికీ వారెవరో కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. వారు గ్రామాలకు ఎప్పుడు వచ్చి, వెళ్తున్నారో తెలియడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జీపీ కార్యదర్శులు ఉదయం వచ్చి విధులకు హాజరైనట్లు ఫొటోలు దిగి వెళ్తున్నారే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మూడు నెలలుగా చెబుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.